ARK MEDIA
SUBSCRIBE

TS 24 0026809

# నేటి ప్రభాతదర్శిని

మా వార్త రేపటి వెలుగుకు నిదర్శనం
ఎడిటర్ : కనుకుల అనంతరెడ్డి
జాతీయ తెలుగు దినపత్రిక
www.netiprabhatadarshini.in 94932 72754

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 141 | శుక్రవారం, జూన్ 12, 2026 | పేజీలు : 02 | వెల రూ. 1.00/-

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

నేటి ప్రభాతదర్శిని దినపత్రికలో...
నియోజకవర్గ ఇంచార్జ్‌లు
మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 94932 72754

# ఢిల్లీలో ప్రధాని మోదీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ

నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశం అనంతరం ప్రత్యేక సమావేశం

తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చ

వికసిత్ భారత్ 2047 లక్ష్యంతో జరిగిన నీతి ఆయోగ్ భేటీ



**హైదరాబాద్, నేటి ప్రభాత దర్శిని :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం నాడు న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. నీతి ఆయోగ్ 11వ పాలక మండలి సమావేశం ముగిసిన అనంతరం వీరిద్దరి మధ్య ఈ ప్రత్యేక భేటీ జరిగింది. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ప్రధాని మోదీ అధ్యక్షతన రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో 'వికసిత్ భారత్ 2047' లక్ష్యంతో నీతి ఆయోగ్ సమావేశం నిర్వహించారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా పాల్గొన్నారు. మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్యాలు పెంపు, ఉపాధి కల్పన, ఆరోగ్యం వంటి అంశాలపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించారు.

# రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు: మంత్రి పొంగులేటి

తొలి దశలో 125 తహసీల్దార్, 11 ఆర్డీవో కార్యాలయాలకు కొత్త భవనాలు నిర్మిస్తున్నట్లు పొంగులేటి వెల్లడి

దీని ద్వారా శిథిలావస్తలో ఉన్న భవనాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వెల్లడి

భవనాల నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపును వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం

**హైదరాబాద్, నేటి ప్రభాత దర్శిని**



రాష్ట్రంలోని అన్ని ఆర్డీవో, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలను నిర్మించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈరోజు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలకు గౌరవప్రదమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తొలి దశలో భాగంగా 125 తహసీల్దార్, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఒకే నమూనాలో కొత్త భవనాలను నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అద్దె ఇళ్లలో, శిథిలావస్థలో ఉన్న కార్యాలయాల సమస్యకు దీని ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు తుది డిజైన్లను ఖరారు చేస్తామని తెలిపారు. భవన నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు, ఓఆర్ఆర్ పరిధిలోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి ఆధునిక సమీకృత భవనాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్, పటాన్‌చెరు, కోహెడలలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. గత ప్రభుత్వం ప్రణాళిక లేకుండా మండలాల పునర్విభజన చేసిందని విమర్శించిన మంత్రి, తాము కొత్త మండలాలకు అవసరమైన పోస్టులను భర్తీ చేసి పరిపాలనను బలోపేతం చేశామని వివరించారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



# హైదరాబాద్ పోలీసుల భారీ ఆపరేషన్.. రూ.5000 కోట్ల స్కామ్‌కు చెక్!

రూ. 5000 కోట్ల భారీ మోసానికి పోలీసులు అడ్డుకట్ట

'ఇగ్నైట్' పేరుతో కొత్త స్కామ్‌కు తెరలేపిన క్యూనెట్ నిర్వాహకులు

ఆపరేషన్ ఇగ్నైట్ క్రాక్‌డౌన్‌తో ఆరుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు

సంస్థ ఏర్పడిన 18 రోజుల్లోనే చర్యలు తీసుకున్న హైదరాబాద్ సీసీఎస్

**హైదరాబాద్, నేటి ప్రభాతదర్శిని**

హైదరాబాద్ పోలీసులు సుమారు రూ. 5,000 కోట్ల భారీ ఆర్థిక మోసాన్ని సకాలంలో గుర్తించి అడ్డుకున్నారు. 'ఇగ్నైట్' పేరుతో కార్యకలాపాలు సాగిస్తున్న మనీ సర్క్యులేషన్ నెట్‌వర్క్‌ను ఛేదించి, నలుగురు కీలక నిందితులను అరెస్టు చేశారు. అమాయక ప్రజల నుంచి భారీగా నగదు వసూలు చేసేందుకు సిద్ధమైన ఈ ముఠా కుట్రను సీసీఎస్ పోలీసులు ముందే పసిగట్టారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ మీడియాకు వెల్లడించారు. ఈ వ్యవహారంలో హైదరాబాద్ పోలీసులు 'ఆపరేషన్ ఇగ్నైట్ క్రాక్‌డౌన్' పేరిట ప్రత్యేక చర్యలు చేపట్టారు. కేరళ, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. సదరు సంస్థ భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించిన కేవలం 18 రోజుల్లోనే పోలీసులు రంగంలోకి దిగి, పెను నష్టం జరగకుండా నివారించడం విశేషం. గతంలో నిషేధానికి గురైన క్యూనెట్, విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ నెట్‌వర్క్‌ల నిర్వాహకులే 'ఇగ్నైట్' పేరిట ఈ సరికొత్త మోసానికి తెరలేపినట్లు సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) దర్యాప్తులో వెల్లడైంది. గత మూడు దశాబ్దాలుగా ఈ ముఠా వరుసగా గోల్డ్ క్వెస్ట్, క్వెస్ట్‌నెట్, క్యూనెట్, తాజాగా ఇగ్నైట్ రూపంలో వివిధ పేర్లతో ప్రజలను వంచిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు బాధితులు ఫిర్యాదు చేయగా, పోలీసులు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. భారీస్థాయిలో ప్రజలు ఆర్థికంగా నష్టపోకముందే ఇలాంటి మనీ సర్క్యులేషన్ రాకెట్లను గుర్తించి, వాటిని నిర్మూలించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సీపీ సజ్జనార్ వివరించారు.

# సీఎంగా బాధ్యతల తర్వాత తొలిసారి.. ప్రధాని మోదీతో డీకే శివకుమార్ భేటీ

రాష్ట్రాభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందించాలని విజ్ఞప్తి

బెంగళూరు మెట్రో, రింగ్ రోడ్ వంటి మౌలిక సదుపాయాలపై ప్రధానంగా చర్చ

గత ప్రభుత్వ వైఖరికి భిన్నంగా నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొన్న శివకుమార్

**కర్ణాటక, నేటి ప్రభాత దర్శిని**

కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం డీకే శివకుమార్ తొలిసారిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. గురువారం ఢిల్లీలో ఈ భేటీ జరిగింది. కర్ణాటక రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందించాలని ఈ సందర్భంగా ఆయన ప్రధానిని కోరారు. జూన్ 3న ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన శివకుమార్, తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన 11వ నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశంలో పాల్గొన్నారు. గత ప్రభుత్వం నీతి ఆయోగ్ సమావేశాలను బహిష్కరించగా, అందుకు భిన్నంగా శివకుమార్ ఈ సమావేశానికి హాజరుకావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

కేంద్రంతో సమన్వయంతో పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందనే సంకేతాలను ఆయన ఈ సందర్భంగా ఇచ్చారు. ప్రధానితో భేటీకి ముందు శివకుమార్ కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో సమావేశమయ్యారు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎలివేటెడ్ కారిడార్లు, పెరిఫెరల్ రింగ్ రోడ్లు, మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణానికి అవసరమైన సహాయ సహకారాలను అందించాలని కోరారు. బెంగళూరు మెట్రో ఫేజ్-2 సవరించిన అంచనాలకు, అలాగే ఫేజ్-3 ప్రాజెక్టుకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు బెంగళూరు నుంచి మైసూరు, తుమకూరు, కోలార్ నగరాలను అనుసంధానిస్తూ రీజినల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ ఏర్పాటుపై కూడా చర్చించారు. ప్రధాని మోదీతో జరిపిన చర్చలు అత్యంత ఫలప్రదంగా, నిర్మాణాత్మకంగా సాగాయని శివకుమార్ వెల్లడించారు. రాష్ట్ర సంక్షేమం, ప్రగతి కోసం కేంద్రం నుంచి పూర్తి సహకారం ఉంటుందని గతంలో ప్రధాని ఇచ్చిన హామీని ఆయన



ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# జనగణన-2027 మొదటి దశలో సిరిసిల్ల జిల్లాకు మొదటి స్థానం

రాజన్న సిరిసిల్ల వ్యాప్తంగా విజయవంతంగా జన గణన కార్యక్రమం సంపూర్ణం

**నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి సిరిసిల్ల జూన్ 12 :**

జనగణన 2027 లో భాగంగా సిరిసిల్ల జిల్లాలో మొదటి దశ జనగణన ప్రక్రియ విజయవంతంగా, నిర్వహించడం జరిగిందని, యొక్క ప్రక్రియలో రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిందని, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమ అగ్రవాల్ మీడియాకు తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, జనగణన 2027 లో భాగంగా నిర్వహించిన తొలి దశ గృహ జాబితా, గృహాల లెక్కింపు కార్యక్రమము మే 11వ తేదీ 2026 రోజున ప్రారంభమై జూన్ 9 2026 రోజున ముగిసిందని, ఇందులో భాగంగా సిరిసిల్ల జిల్లాలో మొత్తం 12 మండలాలు రెండు మున్సిపాలిటీల్లో జనగణన ప్రక్రియ నిర్వహించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ మాట్లాడుతూ ఈ యొక్క జనగణ సర్వేలో సిరిసిల్ల జిల్లాలో మొత్తం 1126 హౌసింగ్ లిస్ట్ బ్లాక్ లందు 1025 మంది ఎన్యూమరేటర్లు 173 మంది సూపర్వైజర్లు పాల్గొని సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల పైగా గృహాలలో జనగణన లెక్కించారని ఆమె అన్నారు, ఇంకా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జన గణన మొదటి దశలో చేపట్టిన గృహ జాబితా మరియు జనగణన గృహాల లెక్కింపు కార్యక్రమము అనేది 2027 ఫిబ్రవరిలో నిర్వహించనున్న రెండవ దశ జనాభా పనులకు ప్రాథమిక ఆధారంగా ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ మీడియాకు తెలిపారు, అదేవిధంగా మొదటి దశ జనగణనలో భాగంగా వచ్చే నెల జిల్లా జనగణన హ్యాండ్బుక్ తయారీకి అవసరమైన రెవెన్యూ గ్రామాల వారీగా మౌలిక సదుపాయాలు సౌకర్యాలకు సంబంధించిన మొత్తం సమాచారాన్ని సంబంధిత గ్రామస్థాయి అధికారుల ద్వారా సేకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. కాగా ఈ యొక్క జనగణన కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులో పూర్తి చేయడంలో సహకరించిన చార్జ్ అధికారులు, ఎన్యుమరేటర్లు సూపర్వైజర్లు వివిధ శాఖల అధికారులు సిబ్బందిని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు.

## డిప్యూటీ ఈవో పోస్టులకు బిఈడీ,ఎంఈడీ చేసిన వారికే అవకాశం కల్పించాలి

### టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బాలు

**నేటి ప్రభాత దర్శిని. ప్రతినిధి కరుణాకర్**



రాష్ట్ర ప్రభుత్వం వారం రోజుల క్రితం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ టిజిపిఎస్సి ద్వారా విడుదల చేసిన డిప్యూటీ ఈవో పోస్టుల భర్తీలో విద్యార్హతను పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారికి కల్పించడం సరియైన నిర్ణయం కాదని,ఈ పోస్టు పాఠశాల విద్యకు సంబంధించినది కావున బిఈడీ, ఏంఈడీ చేసిన అభ్యర్థులకు అవకాశం కల్పిస్తే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ప్రభుత్వానికి సూచించారు. ఈ దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది అభ్యర్థులు ఉన్నత విద్యను పూర్తి చేసుకున్నప్పటికీ వారికి అవకాశం కల్పించకుండా కనీస అర్హతగా పీజీని నిర్ణయించడం సరికాదని అన్నారు. 20 సంవత్సరాల క్రితం ఉన్న నియామక విధి విధానాలనే ప్రస్తుతం యధాతధంగా అమలుపరిచే ప్రయత్నం చేయడం భవిష్యత్ విద్యావ్యవస్థను ఇబ్బందులకు గురి చేస్తుందని అభిప్రాయపడడం జరిగింది. వెంటనే ప్రభుత్వం నోటిఫికేషన్ లో మార్పులు చేపట్టాలని సూచించారు.

## దోస్తు మూడో దశ ప్రవేశాలకు నాలుగు రోజుల గడువు

**సిరిసిల్ల జూన్ 11 ( నేటి ప్రభాత దర్శిని)**



తంగళ్ళపల్లి గిరిజన మహిళ డిగ్రీ కళాశాలలో దోస్తు మూడో దశ ప్రవేశాలు జూన్ 15 తో ముగుస్తాయని ఇంకా నాలుగు రోజులు మాత్రమే గడువుందని గురువారం ప్రిన్సిపాల్ జయ ఒక ప్రకటనలో తెలిపారు ఎంపీసీఎస్ బి జెడ్ సి ఎం జెడ్ సి బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ బిఏ కోర్సుల్లో సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు ఇంటర్ పూర్తి చేసిన గిరిజన విద్యార్థినులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు మిగతా వివరాలకు 99 856 070 74, 800 83 74 874 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## జనగణన - 2027 మొదటి దశలో రాష్ట్రంలో జిల్లాకు మొదటి స్థానం

### రాజన్న సిరిసిల్ల వ్యాప్తంగా జనగణన విజయవంతంగా పూర్తి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**నేటి ప్రభాతదర్శిని రాజన్న సిరిసిల్ల, జూన్ - 11**

జనగణన -2027 లో భాగంగా మొదటి దశ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, ఈ ప్రక్రియలో రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. జనగణన-2027లో భాగంగా నిర్వహించిన తొలి దశ గృహ జాబితా, గృహాల లెక్కింపు కార్యక్రమం 2026 మే 11న ప్రారంభమై జూన్ 9న ముగిసిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 12 మండలాలు, 2 మున్సిపాలిటీల్లో జనగణన ప్రక్రియ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. 1,126 హౌస్ లిస్టింగ్ బ్లాకులు, 1,025 మంది ఎన్యూమరేటర్లు, 173 మంది సూపర్‌వైజర్లు పాల్గొని, జిల్లా వ్యాప్తంగా 2 లక్షలకు పైగా జనగణన గృహాలు లెక్కించారని అన్నారు. జనగణన మొదటి దశలో చేపట్టిన గృహ జాబితా, గృహాల లెక్కింపు కార్యక్రమం, 2027 ఫిబ్రవరిలో నిర్వహించనున్న జనాభా గణనకు ప్రాథమిక ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే మొదటి దశ జనగణనలో భాగంగా వచ్చే నెలలో జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీకి అవసరమైన రెవెన్యూ గ్రామాల వారీ మౌలిక సదుపాయాలు, సౌకర్యాలకు సంబంధించిన సమాచారాన్ని గ్రామ స్థాయి అధికారుల ద్వారా సేకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. జనగణన కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులో పూర్తి చేయడంలో సహకరించిన ఛార్జ్ అధికారులు, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు.

# అందుబాటులో ఉండాలి వైద్యం అందించాలి





### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సిరిసిల్ల సుందరయ్య నగర్ అర్బన్ పీహెచ్ సీ ఆకస్మిక తనిఖీ

**రాజన్న సిరిసిల్ల జూన్ 11 (నేటి ప్రభాత దర్శిని)**

వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల సుందరయ్య నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్ సీ)లో జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఓపీ, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. ఏ ఎన్ సీ నమోదు, ఎన్ సీడీ స్క్రీనింగ్ టెస్టులపై ఆరా తీశారు. వ్యాక్సిన్ గది, మందులు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, ప్రభుత్వ వైద్యశాలల్లోనే ప్రసవాలు, చికిత్స పొందేలా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని పేర్కొన్నారు. సబ్ సెంటర్ లలో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎన్ సీడీ స్క్రీనింగ్ టెస్టులు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# ముగిసిన నిజామాబాద్ అర్బన్ బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణ శిబిరం





### ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్ ప్రత్యేక ఓటర్ సవరణ సర్వేపై దృష్టి పెట్టాలి-బొబ్బిలి రామకృష్ణ

**నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి నిజామాబాద్ జూన్ 11:**

జూన్ 10వ తేదీ బుధవారం రోజు ఉదయం నుండి రాత్రి 9 గంటల వరకు నిజాంబాద్ నగరంలోని స్థానిక అమ్మ వెంచర్ నందుగల ఎస్ ఆర్ కె కన్వెన్షన్ ప్రాంగణంలో నిజామాబాద్ కార్పొరేషన్ డి సి సి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు జూన్ నెల 25వ తేదీ నుండి జరిగే ప్రత్యేక ఓటరు సవరణ సర్వే నందు కాంగ్రెస్ పార్టీ యొక్క అనుకూలమైన ఓట్లను తొలగించకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై బుధవారం రోజు ఈ యొక్క బూత్ లెవెల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించడం జరిగిందని నిజామాబాద్ కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఏజెంట్ల శిక్షణ కార్యక్రమంలో బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి బూత్ లెవెల్ ఏజెంట్లుగా నియమింపబడిన ప్రతి ఒక్కరు జూన్ నెల 20వ తేదీ నుండి జరిగే ప్రత్యేక ఓటరు సవరణ సర్వేపై ప్రత్యేక దృష్టి పెట్టి నెల రోజులపాటు ఎక్కడ అవకతవకలు జరగకుండా చూసుకోవాలని బూట్లు ఏజెంట్లకు బొబ్బిలి రామకృష్ణ తెలిపారు, ఇంకా ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఎక్కడైతే కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన ఓట్లు ఉంటాయో సెక్యులర్ ఓట్లు ఉంటాయో వాటిని తొలగించే ప్రయత్నం చేస్తుందని మరియు అదేవిధంగా కేంద్ర ఎన్నికల కమిషన్ కూడా బిజెపి ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తుందని, దీనికి నిదర్శనంగా ఇటీవల జరిగిన పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో కూడా ప్రత్యేక ఓటర్ సవరణ సర్వే నిర్వహించి అక్కడ బిజెపి వ్యతిరేక ఓట్లను తొలగించిందని, బిజెపికి వ్యతిరేకంగా ఉన్నటువంటి అన్ని పార్టీల ఓట్లను కలిపి దాదాపు 90 లక్షల ఓట్లను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము ఈ యొక్క ప్రత్యేక ఓటరు సవరణ సర్వే ద్వారా తొలగించడం జరిగిందని, అందువల్లే ఇటీవల జరిగిన పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం జరిగిందని అదే విధంగా తమిళనాడు బీహార్ రాష్ట్రాలలో కూడా అధిక శాతంలో కాంగ్రెస్ పార్టీ అనుకూల ఓట్లు తొలగించిందని, మరియు ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము తెలంగాణ రాష్ట్రంపై దృష్టి పెట్టిందని, ఇక్కడ కూడా ఏదో ఒక విధంగా అధికారంలోకి రావడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న ఓట్లను ఈ యొక్క ప్రత్యేక ఓటర్ సవరణ సర్వే ద్వారా తొలగించే కుట్రలు చేస్తుందని అందువల్ల ప్రతి ఒక్క బూత్ లెవెల్ ఏజెంట్లు బిజెపి పార్టీ చేసే కుట్రలను అడ్డుకోవాలని ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ శిక్షణ పొందిన బూత్ లెవెల్ ఏజెంట్లకు హితబోధ చేశారు. కాగా 2034 లో జరిగే శాసనసభ ఎన్నికల్లోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అధికారంలోకి వస్తుందో అనే భయంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము కేంద్ర ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకొని ఈ యొక్క ప్రత్యేక ఓటరు సవరణ సర్వే ద్వారా భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ అనుకూల ఓట్లను తొలగించే కుట్ర నడుస్తుందని, కావున కాంగ్రెస్ పార్టీకి చెందిన శిక్షణ పొందిన ప్రతి ఒక్క బూత్ లెవెల్ ఏజెంట్లు తమ తమ బూత్లలో జరిగే ఈ యొక్క ప్రత్యేక ఓటరు సవరణ సర్వేలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అనుకూలమైన ఓట్లు గల్లంతవ్వకుండా ప్రతి ఒక్క బూత్ లెవెల్ ఏజెంట్లు నిజామాబాద్ నగరంలోని ప్రతి ఇంటికి ఈ యొక్క ఓటర్ల ప్రత్యేక సవరణ సర్వే నిర్వహించే అధికారుల తో ప్రతి ఒక్క ఇంటిని మూడుసార్లు సందర్శించాల్సి ఉంటుందని బొబ్బిలి రామకృష్ణ పేర్కొన్నారు, లేనిపక్షంలో ఇదే సాకుగా చూపించి తూతూ మంత్రంగా సర్వే నిర్వహించి బూత్ లెవెల్ అధికారులు కేవలము ఒక ఇంటికి ఒక్కసారి మాత్రమే సందర్శించి అక్కడ ఎవరూ లేరు అని సాకును చూపిస్తారని, ఇందువల్ల ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు సర్వే నిర్వహించే బూత్ లెవెల్ అధికారులతో ఎల్లవేళలా వారి వెంటనే ఉండి అన్ని విషయాలు గమనించాలని మరియు బూత్ లెవెల్ అధికారి సందర్శించిన ప్రతి ఇంటి ఓటరుకు ఓటరు ఏనుమరేషన్ దరఖాస్తు నింపాల్సి ఉంటుందని దానికి బూత్ లెవెల్ ఏజెంట్లు రసీదు తీసుకోవాలని ఎవరి పేరు అయినా 2002 ఓటరు జాబితా ప్రకారం ఓటర్ లిస్టులో లేకుంటే ఫామ్ 6 ద్వారా వారిని అందులో జత చేయాలని ఒకవేళ ఎవరైనా ఓటర్లు చనిపోతే ఆ యొక్క ఓటర్ కి సంబంధించిన డూప్లికేట్ ఉంటే ఫార్మ్ ఏడు ద్వారా అందులో నుంచి తొలగించి వేయాలని, మరియు ఈ యొక్క ప్రత్యేక ఓటరు సవరణ సర్వేలో పాల్గొని బూత్ లెవెల ఏజెంట్లు పాత్ర అతి కీలకమైనదని ఇందులో బూత్ లెవెల్ ఏజెంట్లు ఏమాత్రం అశ్రద్ధగా ఉంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికలు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు ఎమ్మెల్యేలు తిరిగి అధికారంలోకి రావడం సాధ్యపడదని, కావున ఈ యొక్క శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పొందిన ప్రతి ఒక్క బూత్ లెవెల్ ఏజెంట్లు తమకు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలని అప్పుడే తెలంగాణ రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ఏర్పడుతుందని నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, మరియు ఈ యొక్క శిక్షణ శిబిరం కన్వీనర్ కనగాల మహేష్ బూత్ లెవెల్ ఏజెంట్లను ఉద్దేశించి మాట్లాడారు ఇంకా సందర్భంగా జరిగిన ఈ యొక్క కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణ శిబిరం కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహర్బిన్ హుందన్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కూరగాయల ఉమారాణి రాష్ట్ర రైతు కమిషన్ మెంబర్ గడుగు గంగాధర్ రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, నూడా చైర్మన్ కేశవేణు, రాష్ట్ర మహిళా సంక్షేమ చైర్మన్ డాక్టర్ కవితా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్నాకర్ జావిద్ అక్రం ఏఐసీసీ కోఆర్డినేటర్ గన్రాజ్, మాజీ టి పి సి సి కార్యదర్శి సుమన్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, డిసిసి కార్పొరేషన్ కోశాధికారి శివప్రసాద్ ఉపాధ్యక్షులు అంత రెడ్డి విజయపాల్ రెడ్డి సలీం, కో ఆప్షన్ మెంబర్ నరేంద్ర సింగ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు ప్రవీణ్ యాదవ్ నరేందర్ అన్వర్ ఎర్రం గంగాధర్, మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ, నిజామాబాద్ నగర డివిజన్ ఇంచార్జిలు కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.